


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | 13 పేజీలు


# ఒక్కేసి పువ్వేసి చందమామ..

## - అట్టహాసంగా ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు





సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

తొమ్మిది రోజులపాటు తెలంగాణ మహిళలు భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు సోమవారం సద్దుల బతుకమ్మ పండుగతో ముగిసాయి. ఆశ్వయుజ అమావాస్య రోజు నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజుల పాటు రోజుకో తీరు పేర్లతో బతుకమ్మలను పేరుస్తూ చివరి రోజైన అష్టమి రోజున సద్దుల బతుకమ్మ పేరుతో సాంప్రదాయబద్ధంగా మహిళలు ఆడుకుంటారు. (వివరాలు లోపలి పేజిల్లో)









# స్థానిక పోరుకు మోగిన నగరా

- స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ.
- అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్.
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు.
- 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు.
- అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు.
- పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు.
- నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు.

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వివరాలను వెల్లడించారు.రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. మొత్తం 31 జిల్లాల్లో 565 మండలాలకు గాను 5749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాల కోసం ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్ ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. 2లో














# స్థానిక పోరుకు మోగిన నగారా

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో గ్రామీణ అభివృద్ధి, స్థానిక పాలనలో కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడింది. మూడు దశల్లో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు గ్రామస్థాయి ప్రజాస్వామ్యానికి దర్పణంగా నిలుస్తాయి. ఈ ఎన్నికల్లో గెలిచే నాయకులు కేవలం రాజకీయ స్థాయిలో కాకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించడంలోనూ ముందుండాల్సిన అవసరం ఉంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రకారం అవకాశం లభించడంతో పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది. గ్రామీణ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించే వేదికగా నిలిచే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ దిశను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9



స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత**

నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

### రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో

## ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచిత గుండె వ్యాధి శిబిరం విజయవంతం..

**సూర్య కరీంనగర్**

సెప్టెంబర్ 29, ప్రపంచ గుండె దినోత్సవం పురస్కరించుకొని. కరీంనగర్ రెనే హాస్పిటల్ గుండె వ్యాధుల విభాగం వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత గుండె వైద్య శిబిరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి ప్రజల వద్ద నుండి అనూహ్య స్పందన లభించింది. గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న సుమారు 250 మంది పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ దినకర్ తాటిమట్ల, రోబోటిక్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ సిరిపురపు రవికుమార్, చిన్న పిల్లల



గుండె వైద్యులు డాక్టర్ రాజా విజేందర్ రెడ్డి లు ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంబంధిత పరీక్షలు నిర్వహించి, గుండె జబ్బులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర పమేలా సత్పతి, (%ూూ%) ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించగా, ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జి వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన లు విశిష్ట అతిధులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రెనే హాస్పిటల్ గుండె వైద్యులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ ఇలాంటి ఒక మంచి సేవా కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి,



కరీంనగర్ జిల్లా సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జి వీరారెడ్డికి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణకి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ప్రభుత్వం చేసే ఇలాంటి వైద్య సేవా కార్యక్రమాల్లో తప్పకుండా రెనే వైద్య సంస్థలు తమవంతు సహకారం అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్ర చారి, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, వడకపురం జగదీశ్వరా చారి, తిరుపతి రెడ్డి, %ూుఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం కు ఘన స్వాగతం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో చొప్పదండి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సత్యం ఆస్ట్రేలియా పర్యటన ముగించుకొని సోమవారం స్వదేశానికి తిరిగి వచ్చారు. ఆస్ట్రేలియా తెలుగు అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు అక్కడి వెళ్లి బతుకమ్మ,దసరా ఉత్సవాలలో పాల్గొని వచ్చారు. ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, మునిగాల చందు,పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, పురంరాజేశం,నిజానపురం చందు,కొట్టె అశోక్ మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మచ్చ రమేష్, సత్తు శ్రీనివాస్,కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం బతుకమ్మ పండుగలో మహిళలకు తాగునీటి పంపిణీ

**సూర్య, హుజురాబాద్:**



సద్దుల బతుకమ్మ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో రజక వాడకు చెందిన స్వర్గీయ నిమ్మటూరి రాజేశ్వరి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నిమ్మటూరి సాయి కృష్ణ బతకమ్మలకు వెళ్లే మహిళలకు తాగునీటి పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య పాల్గొని తాగు నీటిని మహిళలకు అందించడం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ తులసి లక్షణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కాగా తల్లి జ్ఞాపకార్థం మహిళలకు నీరు అందిస్తున్న సాయి కృష్ణ ను పలువురు అభినందించారు.



## శ్రీ మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్**

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేడు కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురి లోగల శ్రీ మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి అమ్మవార్లను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, గందె మహేష్, వాల రమణారావు, బోనాల శ్రీకాంత్, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, ఏ వి రమణ, జంగిలి సాగర్, తుల బాలయ్య, తోట రాములు, ఒంటెల సత్యనారాయణ, ఐలెంధర్ యాదవ్, గూడూరు మురళి, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ఎస్ నియోజవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు సతినేని శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, తొంటి రాజేందర్, మిడిదొడ్డి నవీన్, మెచినేని పవన్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని గ్రామాల్లో సోమ వారం ఆడపడుచులు సద్దుల బతుకమ్మ పండుగను అంగ రంగ వైభవంగా జరుపు కున్నారు. ఈ పండుగ ప్రాచీన చరిత్ర, కుటుంబ సంబంధాలు, సామాజిక ఐక్యతను ప్రతిబింబించే పాటలతో ఇంటింటా ఉత్సవంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ రోజు ప్రత్యేకంగా పెద్ద బతుకమ్మలను గునుగు, తంగేడు, చామంతి, గులాబీ, తామర వంటి పుష్పాలతో అలంకరించారు. కాగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద బతుకమ్మలకు బహుమతులు ఇవ్వడం ఆనవాయితీ.సద్దుల బతుకమ్మ రోజు 9 రకాల సద్దులు సత్తిపిండి, నువ్వుల పిండి, పల్లీల పిండి, బియ్యం పిండి, పెసర పిండి, మినప పిండి, కొబ్బరి, పులిహోర, దద్దోజనం తయారు చేసి గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ నిమజ్జనం తర్వాత ఈ సద్దులను "ఇచ్చుకో వాయనం, పుచ్చుకో వాయనం" అంటూ పంచుకున్నారు. మహిళల సంతోషానికి, ఐక్యతకు ప్రతీకగా సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించబడింది. కాగా ఈ బతుకమ్మ వేడుకలకు అధికారులు తగిన ఏర్పాట్లను చేశారు.

## ఆలయంలో మ్యూజిక్ డైరెక్టర్, డైరెక్టర్ ప్రత్యేక పూజలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలం గుమ్లాపూర్ శ్రీ సీతా రామాంజనేయ ఆలయాన్ని కృష్ణమ్మ కలిపింది ఇద్దరిని,హనుమాన్, మీరాయి చిత్రాల మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి, దలారి చిత్ర దర్శకుడు కాచిడి గోపాల్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముస్కె వెంకట్ రెడ్డి, సభ్యులు వారికి స్వాగతం పాలకగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రఘుపతి రెడ్డి, బిసవేణి రాజశేఖర్ గౌడ్, రామడుగు విజయ్ కుమార్, వెదిర సత్యం, మండల లక్ష్మయ్య పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 30 సెప్టెంబర్ 2025



### మానాలలో
# ఘనంగా బతుకమ్మ వేడుకలు
## - వేడుకల్లో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**సూర్య రుద్రంగి**

తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు సోమవారం మండల కేంద్రంలో మానాల గ్రామంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలకు వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా బతుకమ్మను మహిళలు రంగురంగుల పూలతో పేర్చి ఒక దగ్గర బతుకమ్మ నుంచి ఆటపాటలతో వేడుకలను నిర్వహించారు. మహిళలు మాట్లాడుతూ మహిళలకు ఎంతో విశిష్టమైన పండుగను నిర్వహించుకుంటామన్నారు. తెలంగాణలో బతకమ్మ అంటేనే బతుకునిచ్చే పండగ భావిస్తామన్నారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో బతుకమ్మలను అంపి ఒకరినొకరు ఆలింగణం చేసుకొని పిండి పదార్థాలు ఆయనగా ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అల్లూరి మానస, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ బాధనివేణి రాజారాం, నాయకులు తూం జలపతి, జక్కు వంశీ, జక్కు మోహన్, కొమ్ముల రవీందర్, జక్కుల లక్ష్మీ నర్సయ్య, చంద రాజేశం, తిక్క భూమయ్య, తూం రవీందర్, బాధనవే



రాజేశం, లక్కాకుల రమేష్‌తో పాటు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.







### వీర్నపల్లి మండలంలో
# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మహాలయ అమావాస్య రోజున ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభం అయిన బతుకమ్మ పండుగ సంబరాలు సోమవారం సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగుస్తుంది. వీర్నపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు ఆనందంగా సద్దుల బతుకమ్మలను తీరొక్క పూలతో అందంగా పేర్చి గ్రామాలలోని వీధుల్లో బతుకమ్మ ఆటలు బతుకమ్మ పాటలతో హుషారుగా,సంతోషంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ లను నిమజ్జనం చేయుటకు గ్రామాలలోని చెరువు వద్ద ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది,విద్యుత్ శాఖకు చెందిన సెస్ సిబ్బంది బతుకమ్మ ఘాట్ ల వద్దఅన్ని విద్యుత్ లైట్లు,సౌండ్ సిస్టమ్స్‌లతో అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మండలంలోని అన్ని గ్రామాలలో చేసిన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా అన్ని గ్రామాలలోని బతుకమ్మ ఘాట్‌లను వీర్నపల్లి ఎస్సై వేముల లక్ష్మణ్ పోలీసు సిబ్బందితో పరిశీలించారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు బిఆర్ఎస్‌దే...
## - రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే - దేశంలో తెలంగాణను అగ్రగ్రామిగా నిలిపింది కెసిఆర్
## - న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య గంభీరావుపేట**



ఎన్నికలు ఏవైనా గెలుపు బిఆర్ఎస్ పార్టీదేనని న్యాప్స్కాప్ చైర్మన్ కొండూరు రవీంద ర్రావు అన్నారు. సోమ వారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, దేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపింది కేసీఆర్ ప్రభుత్వమేనని కొనియాడారు. జిల్లాలో జెడ్పీ చైర్మన్ పదవితోపాటు అన్ని మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు గెలుస్తామని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించి తెలంగాణను అభివృద్ధి చేసుకున్నామన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సూచించిన ఎ అభ్యర్థిని నిలబెట్టిన అందరు నాయకులు కలిసి కట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని అన్నారు.గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, నాయకులు లింగన్నగారి దయాకర్ రావు, కమ్మరి రాజారాం, కొమిరిశెట్టి లక్ష్మణ్, ధ్యాన బోయిన రాజేందర్, గోగు లింగం యాదవ్, ఎగదండి స్వామి, చెవుల మల్లేశం యాదవ్, ఏడబోయిన రాజు కేశవ రావు, రామాంజనేయ గౌడ్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి విచ్చేసిన న్యాయమూర్తిని ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ప్రధాన ఆలయ పర్యవేక్షకుడు రాజేందర్ స్వామివారి ప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు.ఈ సందర్భంగా వేములవాడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రవీణ్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ప్రోటోకాల్ జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, కోర్టు సిబ్బంది, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కేసి పువ్వేసి చందమామ
**- గంగమ్మ ఒడిలోకి చేరిన బతకమ్మ**
**- చందుర్తిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**సూర్య చందుర్తి**



ఒక్కేసి పువ్వేసి చందమామ, రామ రామ ఉయ్యాలో రామనేసి రామామ ఉయ్యాలో బతుకమ్మ పాటలతో చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వీధులన్నీ మారుమోగాయి.సద్దుల బతుకమ్మ పర్వదిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రకరకాల పూలను సేకరించి రంగురంగులబతుకమ్మను పేర్చి విధుల కూడలిలో బతుకమ్మలను పెట్టి ఆడబిడ్డలు ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని తెలియపరిచారు. అనంతరం ఆయా గ్రామాలలోని బతుకమ్మ తిప్పల వద్ద బతుకమ్మ నిమజ్జనం చేస్తూ బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యదర్శులు, గ్రామ పంచాయతీల సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జోడు ఆంజనేయస్వామి సేవలో ఈవో రమాదేవి

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో ఎల్ రమాదేవి సోమవారం అగ్రహారం జోడు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం, ఆలయ అర్చకులు ఈవో రమాదేవికి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు.ఈవో వెంట దేవస్థానం పర్యవేక్షకులు శ్రీ విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు ఉన్నారు.

# దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా
**- చిన్నారులకు నోట్ బుక్కులు అందచేత**

**సూర్య బోయినపల్లి**



మండలం విలాసాగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయంలో దేవి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన దుర్గాదేవి భక్తులకు సరస్వతి దేవిగా దర్శనమిచ్చింది ఈ సందర్భంగా పలువురు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేశారు. పండితులు శ్యాం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన నోటు బుక్స్ పంపిణీ కార్యక్ర మానికి ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి హాజరై చిన్నారులకు పెన్నులు నోటుబుక్కులు పలకలను పంపిణీ చేశారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 30 సెప్టెంబర్ 2025




# త్యాగాలతోనే విధి నిర్వహణలో విజయవంతం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- పదవి విరమణ పొందిన ఎఎస్ఐకి ఆత్మీయ వీడ్కోలు**

**సూర్య జగిత్యాల**



పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి, ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం వల్లే ఉద్యోగి తన విధి నిర్వహణలో విజయవంతం అవుతారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖలో 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఎఎస్ఐ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌కి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏ.ఎస్.ఐ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు. పదవీవిరమణ చేసిన కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌ని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలోన ఎస్ బి డిఎస్పి వెంకట రమణ, ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ కిరణ్ కుమార్, ఎస్సైలు సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు

**- వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘు చందర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో ఈ నెల 27న జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోమవారం జగిత్యాల రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేచపల్లి గ్రామానికి చెందిన ఎదురుగట్ల సతీష్ తన ఇన్స్టాగ్రామ్ లో ఓ యువతితో ఉన్న ఫోటోను షేర్ చేశాడని, సదరు యువతి తన ప్రియురాలు అని పెట్టారని తెలిపారు. ఆ అమ్మాయి కుటుంబసభ్యులైన ఎన్.వినంజీ, ఎన్. శాంత, ఎన్. జల, మరో మైనర్ ఆగ్రహానికి గురై ఈ నెల 27న ఎదురుగట్ల సతీష్‌పై కర్రలతో దాడి చేశారని, ఈ దాడిలో ఎదురుగట్ల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా, నిందితులు అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. మృతుని తండ్రి ఎదురుగట్ల రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సోమవారం నిందితులను పట్టుకున్నామని తెలిపారు. నిందితుల వద్ద నుండి హత్యకు వినియోగించిన కర్రలు, దుస్తులు, ఓ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు. హత్య కేసును త్వరగా చేధించి నిందితులను పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్ ఎస్ఐ గీత, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్ ఎస్ఐ గీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల ప్రక్రియలో ఎస్సీలకు అన్యాయం

**- దళిత సంఘాల నాయకుడు అంజయ్య**

**సూర్య కోరుట్ల రూరల్**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రిజర్వేషన్ల ప్రక్రియను సర్వేలో నిర్వహించిన బీసీలకు న్యాయం చేసి ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేశారని రిజర్వేషన్ 2011 లెక్కల ప్రకారం ఇస్తామని చెప్పి ఎస్సీలను మోసం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ తీరు ఉందని, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజయ్య అన్నారు. అదే క్రమంలో బీసీలకు మాత్రం బీసీ గణన తర్వాత బీసీ లెక్కల ప్రకారం వారికి ఉన్న జనాభా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన ప్రభుత్వం కేవలం ఎస్సీలకు మాత్రం 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే రిజర్వేషన్లు ప్రకటించడం సిగ్గుచేటని, గత ఐదు సంవత్సరాల క్రితం కోరుట్ల మండలంలో నాలుగు గ్రామాల సర్పంచులకు రెండు ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీ రిజర్వుడు ఉండేవని ఈసారి మాత్రం వాటిని రెంటుకు తగ్గించారని స్థానాలు ఎంపిక చేయగా ఇప్పుడు మాత్రం రేవంత రెడ్డి సర్కార్ మాత్రం. మూడు ఎస్సీ. సర్పంచులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారని ఇదెక్కడి న్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్. సంగం సిహెచ్ నరసయ్య, జోగన్ పల్లి మాజీ సర్పంచ్ దుంపల నర్సు, రాజనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని ప్రభుత్వం ఎస్సీల తరఫున ఉన్నామని పలుమార్లు మంత్రులు, ముఖ్యమంత్రి తదితరులు పదేపదే చెబుతూ ఉన్నారు కానీ రిజర్వేషన్ల ప్రక్రియలో పెద్ద మోసం చేయడం జరిగిందని కల్లూరు తాజా మాజీ సర్పంచ్ దళిత సంఘాల నాయకులు వనతడుపుల అంజయ్య, సంబంధిత శాఖ మంత్రివర్యులు ఇప్పటికైనా మార్పులు చేర్పులు చేయవలసిన అవసరం ఉందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- టిఆర్ఎస్ పార్టీని వీడిన ప్రజా ప్రతినిధులు, నాయకులు**

**- కష్ట కష్టపడిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం లభిస్తుంది**

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**



మండలంలోని వివిధ గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, నాయకులు సుమారు ఐదు వందల మంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని చేస్తున్న అభివృద్ధికి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. ఎన్నికల్లో గెలిచినా,ఓడినా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అర్హతను బట్టి సముచిత స్థానాన్ని కల్పి స్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నా పైన నమ్మకం ఉంచి నాలుగు శాఖల బాధ్యతలు నా పైన ఉంచడమే కాకుండా నల్గొండ జిల్లాకు ఇంచార్జిగా నాకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఒక దళిత నాయకుడిని ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కన కూర్చునే అవకాశం దక్కిందని, తన గెలుపు కొరకు పార్టీ నాయకులు ఏ విధంగా కష్టపడ్డారో అలాగే మీమీ గ్రామ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచుల గెలుపు కొరకు అదే విధంగా కార్య కర్తలు కష్టపడాలని సూచించారు. ఈ పోలీసు బందోబస్తులు, ఆడంబరాలు శాశ్వతం కాదని కార్యకర్తల ప్రేమ అభిమానాలే శాశ్వతమని అన్నారు. కార్యకర్తలు, నాయకులు అందరూ కష్టపడి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మహా సరస్వతి దేవి అలంకరణలో దుర్గ దేవి 8వ రోజు సోమవారం దర్శనం ఇచ్చారు. విద్యార్థులచే సరస్వతి పూజ సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మతలచే కుంకుమ పూజ నిర్వ హించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నప్రసాదము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భక్తులు, భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దుర్గా దేవిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**సూర్య జగిత్యాల టౌన్**



దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో గాయత్రీ దుర్గాదేవి అమ్మవారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిప్రవీణ్ సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయునికి తీవ్ర అస్వస్థత

**- చికిత్స పొందుతూ మృతి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 26 వ తారీఖున మల్యాల మండల కేంద్రంలోని మహాలక్ష్మి గార్డెన్లో శిక్షణ తీసుకుంటున్న సమయంలో పెగడపల్లి మండలం నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పందిపెల్లి ఐలయ్య ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురై కింద పడిపోయాడు. అత్యవసర పరిస్థితుల్లో తోటి ఉపాధ్యాయులు జగిత్యాల కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. గుండెపోటు వచ్చినట్టుగా నిర్ధారించి చికిత్స చేస్తున్న క్రమంలో సోమవారం ఉదయం మళ్ళీ తీవ్ర అస్వస్థత గురి కాగా మధ్యాహ్నం మరణించాడు. ఆయనకు ఒక కూతురు కుమారుడు ఉన్నారు. జిల్లా విద్యాధికారి కె.రాము, మండల విద్యా ధికారి సులోచన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్నికల విధులు నిర్వర్తిస్తుండగా జరిగిన సంఘటన భావించి ప్రభుత్వం అన్ని విధాల ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ కోరారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**- ఆటపాటలతో ఆకట్టుకున్న మహిళలు యువతులు**

**సూర్య మల్యాల**

తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకైన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు సందర్భంగా మండలంలోని తాటిపల్లి మ్యాడంపల్లి తక్కలపల్లి మద్దుట్ల ముత్యంపేట మల్యాల గ్రామాలలో సోమవారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేరించి ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం వేళ బతుకమ్మలను ఒకచోట పెట్టి చుట్టూరా తిరుగుతూ బతుకమ్మ ఆటపాటలతో యువతులు దాండియా నృత్యాలతో ఎంతో ఆకర్షణగా నిలిచారు. అలాగే తక్కలపల్లిలో కోయిల రాజయ్య లచ్చవ్వ దంపతులు 9 ఫీట్ల బతుకమ్మను పేరించారు. అనంతరం బతుకమ్మలను చేత పట్టుకొని ఊరేగింపుకుగా వెల్లి చెరువుల్లో వాగుల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# అంబరాన్నంటిన... బతుకమ్మ సంబరాలు...

## - వెళ్లిరా గౌరమ్మ... మళ్ళీ రావమ్మా...

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు సద్గుల బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఏడు రోజులపాటు చిన్న బతుకమ్మలను పేర్చి ఆడిపాడిన మహిళలు పెద్ద బతుకమ్మ వేడుకల కోసం రెండు రోజుల ముందు నుంచే రంగురంగుల పూలను సేకరించారు. సోమవారం మహిళలు వేకువ జామునే లేచి తీరొక్క పూలను సేకరించి తలంటు స్నానాలు వేసి కొత్త బట్టలు ధరించి బతుకమ్మలను పేర్చారు. అనంతరం గౌరమ్మలకు ఇంట్లో పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలోని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఉండటంతో అత్తారింట్లోని ఆడపడుచులు సొంత ఊరికి చేరుకొని సభ్యుల మధ్య సంతోషంగా వేడుకలను జరుపుతున్నారు. వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను



ప్రత్యేక తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే సర్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు మధ్య బతుకమ్మలను ఉంచి ఓక్కేసి పువ్వేసి చందమామ అంటు పలు రకాల పాటలు పాడారు. నృత్యాలు చేస్తూ అబ్బురపరిచారు. బతుకమ్మ ఆటపాటలతో గ్రామాలు మారుమ్రోగాయి. మహిళలు



తమను గౌరీదేవినే కాపాడుతుండని పాడి పంటలు సమృద్ధిగా పండే విధంగా, కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా జీవించే విధంగా, గౌరమ్మ దేవి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. ప్రత్యేక అధికారులు బతుకమ్మ సంబరాల కోసం గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆట స్థలాలను చదును చేసి తదితర వసతులను కల్పించారు. గ్రామాల్లోని కుంటలు చెరువులు, హుస్సేన్ మియాదాగు, మానేరు నదిలో నిమజ్జనం చేశారు. వెల్లిరా గౌరమ్ము మళ్ళీ రావమ్మా అంటూ నిమజ్జనం చేస్తూ బతుకమ్మ తల్లిని వేడుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఖారారు చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్ స్థానాలకు ఎస్సీ (06), బీసీ(13), జనరల్ (11) కేటాయించారు.

**- గ్రామాల వారీగా రిజర్వేషన్లు:**

అప్పన్నపేట (జనరల్), అందుగులపల్లి (ఎస్సీ జనరల్), దేవునిపల్లి (బీసీ మహిళ), రంగాపూర్ (జనరల్), సబ్బితం (జనరల్ మహిళ), రాఘవపూర్ (జనరల్ మహిళ), కుర్మపల్లి (బీసీ మహిళ), రాగినేడు (బీసీ జనరల్), బ్రాహ్మణపల్లి (జనరల్ మహిళ), కనగర్తి (బీసీ జనరల్), కాపులపల్లి (జనరల్), బొంపల్లి (బీసీ మహిళ), కాసులపల్లి (ఎస్సీ జనరల్), పాలితం (జనరల్), తురకల మద్దికుంట (బీసీ జనరల్), నిమ్మనపల్లి (బీసీ జనరల్), నిట్టూరు (జనరల్ మహిళ), పెద్దకల్వల (బిసి మహిళ), పెద్దబొంకూర్ (ఎస్సీ జనరల్), కొత్తపల్లి (ఎస్సీ మహిళ), మూలసాల (ఎస్సీ మహిళ), భోజన్నపేట (ఎస్సీ మహిళ), చీకురాయి (జనరల్), హనుమంతునిపేట( బీసీ మహిళ), రాంపల్లి (బీసీ జనరల్), గుర్రంపల్లి (బీసీ జనరల్), మారేడుగొండ (జనరల్ మహిళ ), ముత్తారం (బీసీ మహిళ ), గౌరెడ్డిపేట (బీసీ జనరల్), గోపయ్యపల్లి (జనరల్),

**- ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఇవే:**

అప్పన్నపేట (జనరల్), అందుగులపల్లి (బీసీ మహిళ), రాగినేడు (బీసీ జనరల్), బొంపల్లి (బీసీ మహిళ), పాలితం (జనరల్), తురకలమద్దికుంట (బీసీ జనరల్), నిట్టూరు (జనరల్ మహిళ), పెద్దకల్వల (బీసీ జనరల్), పెద్దబొంకూర్ (ఎస్సీ జనరల్), కొత్తపల్లి (ఎస్సీ మహిళ), మూలసాల (ఎస్సీ జనరల్), రాఘవపూర్ (జనరల్ మహిళ), రంగాపూర్ (జనరల్ మహిళ), హనుమంతునిపేట (బీసీ జనరల్), భోజన్నపేట (జనరల్), గౌరెడ్డిపేట (జనరల్), మారేడుగొండ (బీసీ మహిళ) కు కేటాయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు.

# వెళ్లిరా... గౌరమ్మ తల్లి...

**- ఘనంగా బతుకమ్మ వేడుకలు - అంబరాన్నంటిన ఆడపడుచుల సంబరాలు**

**సూర్య-సుల్తానాబాద్**



తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను బుధవారం మహిళలు చిన్నారులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రంగురంగుల తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు కనువిందు చేశాయి. గునుగు, తంగేడు, బంతి లాంటి తీరొక్క పూలతో రంగులు దిద్దిన బతుకమ్మలలో లక్ష్మీదేవి గౌరమ్మను కొలిచి మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మలను కొలిచారు. బతుకమ్మ పాటలతో లయబద్ధంగా ఆడి పాడిన మహిళలు చిన్నారులు సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. డీజే సౌండ్స్‌తో కోలాట నృత్యాలతో బతుకమ్మల చుట్టూ ఉల్లాసంగా ఆడిపాడారు. సద్దుల బతుకమ్మ వేడుకలతో ఆడ పడుచుల సంబరాలు అంబరాన్నంటాయి. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాయలలో బతుకమ్మ పండుగ మండలంలోని ఊరూ వాడలను ఏకం చేసింది. చిన్న బతుకమ్మలతో వచ్చిన చిన్నారులు ఆకర్షించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పలు ఆలయాలు, ముఖ్య కూడళ్లులలో బతుకమ్మలతో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి వెళ్లిరా... గౌరమ్మ తల్లి... అంటూ వీడ్కోలు పలికారు మహిళలు వాయనాలు తీపి పదార్థాలు, సద్దులు ఒకరినొకరు పంచుకొని బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణ పురపాలక సంఘం అధికారులు స్థానిక సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు చేశారు. సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రవణ్ సిబ్బందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ పాటలను తలుచుకుంటూ మహిళలు చిన్నారుల చేరారు.



# దుర్గమత ఆలయంలో ఉయ్యాల సేవ, గోమాత పూజ వైభవంగా...

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

గణేష్ నగర్ దుర్గమత ఆలయంలో అమ్మవారి ఉయ్యాల సేవ గోమాత పూజను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహక కమిటీ అధ్యక్షులు ఐ.రెడ్డి సంపత్ రెడ్డి, రాంప్రసాద్, రాములు, మచ్చిరెడ్డి, అరెల్లి మల్లేశం, రఘు, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, అరెల్లి ప్రశాంత్, సాగర్, భాస్కర్, తిరుపతి, శ్రీనివాస్, అవినాష్ తదితరులు హాజరయ్యారు. భవాని మాలదారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



# ముగిసిన బతుకమ్మ వేడుకలు

**- సద్దులతో సెలవ్...**

**- తొమ్మిది రోజుల శోభకు ముగింపు**

**సూర్య ఎలిగేడు**



చివరి రోజు వేడుకలు ఎలిగేడు మండలంలో 12 గ్రామాలలో పూలజాతర కోలాహలంగా సాగింది. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆడపడుచులు తొమ్మిది దినముల పాటు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను ఆరాధించారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుక శోభాయమానంగా సాగింది. 'పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా... మళ్లచ్చే ఏడు మళ్ళీ రావమ్మా...' అంటూ బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేశారు. వాడవాడల నుంచి బతుకమ్మలను చేతపట్టుకుని గుళ్లా గోపురాలు, నీటి వనరుల సమీపంలో ఆడిపాడిన ఆడపడుచులు దస్తీబిస్తీలు గీసి, వాయినాలు ఇచ్చుకొని సందడిగా కనిపించారు. ఎలిగేడు వ్యాప్తంగా పల్లెపట్టణం తేడాలేకుండా సద్దుల బతుకమ్మ సంబురాలు చేశారు. గణేష్ నగర్ తదితర ప్రాంతాల నుంచి శోభాయాత్రగా కెనాల్ సమీపంలోనూ... చెరువులు, వాగుల చెంత బతుకమ్మ సంబురాలు మిన్నంటాయి. బతుకమ్మ శిగన గౌరమ్మను ఉంచి.. జ్యోతులు వెలిగించి గంగమ్మ ఒడికి చేర్చారు. నీటి అలలపై దీపపు మిరుమిట్ల మధ్య వేడుకలకు ముగింపు పలికారు. గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య ఓదెల**




తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ ఉత్సవాలు నిన్నటితో ఘనంగా ముగిస్తాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు.రంగు రంగులపూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను చిన్న పెద్ద ఆడ బిడ్డల ఆటపాటలతో పల్లె పట్నం మురిసింది. ఏడాదికి ఒకసారి జరుపుకునే సద్దుల బతుకమ్మను సోమవారం రోజు ఊరు వాడ అంబరాన్నంటిన సంబరాలతో ఘనంగా నిర్వహించి గౌరమ్మ తల్లిని గంగమ్మ ఒడిలోకి సాగనంపారు.బతుకమ్మలను సాయంకాలం ఇంటి నుంచి తీసుకువచ్చి ప్రధాన కూడళ్లలో అలంకరించిన విద్యుత్ దీపాల వెలుగులలో బతుకమ్మను ఉంచి పాటలతో లయబద్ధంగా ఆడుతూ కోలాటాలు, నృత్యాలతో మురిసిపోయిన ఆడబిడ్డలు, తరువాత దగ్గరలోని చెరువులు, కుంటలలో బతుకమ్మను నిమ జ్జనం చేసి ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అని సత్తు పిండి ప్రసాదలను పంచుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# దుర్గాదేవి ఉత్సవాలకు రూ. 20 వేల విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దుర్గాదేవి ఉత్సవాలకు రూ.5016/-ల నగదు, రూ.15 వేల విలువ చేసే అమ్మవారికి ముక్కు పుడక విరాళముగా తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు అందించారు. సోమవారం గ్రామంలోని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల పూజలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతి రూపంలో కొలువైన దుర్గాదేవికి పూజలు చేశారు. గ్రామ పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓసీపీ-1 భద్రకాళి దేవాలయంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు పూజలలో పాల్గొన్నారు. పూజారి సముద్రాల విజయ సారధి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామాన్ని చల్లగా చూడాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కొప్పుల అనిత-రవీందర్ రావు,ఉపాధి ఏ.పి.ఓ పల్లె మంజుల,స్థానిక నాయకులు ఉడుత శంకర్, జక్కుల చందన్ కుమార్, పబ్బ వెంకటేష్, జక్కుల మహేష్, నగునూరి సతీష్, ముక్కెర మోహన్, కెక్కర్లమోహన్, సందవేన కుమార్, ధర్మల వర్షిత్, ముక్కెర వినయ్, కెక్కర్ల అరవింద్, చిలకల ఆదిత్య, బైన ఓదెలు, మైలారం శ్రీనివాస్ పాల్గొన్నారు.



# చల్లగా చూడు... గౌరమ్మ తల్లి...!!

## - అట్టహాసంగా ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు



**సూర్య, హుజురాబాద్**

తొమ్మిది రోజులపాటు తెలంగాణ మహిళలు భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు సోమవారం సద్దుల బతుకమ్మ పండుగతో ముగిసాయి. ఆశ్వయుజ అమావాస్య రోజు నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజుల పాటు రోజుకో తీరు పేర్లతో బతుకమ్మలను పేరుస్తూ చివరి రోజైన అష్టమి రోజున సద్దుల బతుకమ్మ పేరుతో సాంప్రదాయబద్ధంగా మహిళలు ఆడుకుంటారు. హుజురాబాద్ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సోమవారం రాత్రి మహిళల సంతోషాల మధ్య పిల్లల కేరింతల మధ్య అట్టహాసంగా ముగిసాయి. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు గునుగు పువ్వు, తంగేడు పువ్వు, బంతి పువ్వు, చామంతి పువ్వు, కట్లపువ్వు, తామర పువ్వు లాంటి అనేక పువ్వులతో బతుకమ్మను పేర్చి పైన గౌరమ్మ పెట్టి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని మహిళలు వేడుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఉన్న మహిళలు పేర్చిన బతుకమ్మను తీసుకొని పట్టణ శివారులో ఉన్న బతుకమ్మ మైదానం (బతుకమ్మ సౌళ్ళు) వద్దకు తీసుకొని వచ్చారు. బతుకమ్మ.... బతుకమ్మ ఉయ్యాల... బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి... చందమామ... ఎన్ని జాములాయి చందమామ..., శ్రీలక్ష్మి ని మహిమలు



గౌరమ్మ... నిత్యమై తోచునమ్మ గౌరమ్మ... అంటూ మహిళలు లయబద్ధంగా చేతులతో చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ ఆడుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా తమతో తీసుకుని వచ్చిన సత్తి పిండి, నువ్వుల పిండి, పెసర పిండి, పల్లి పిండి, దద్దోజనం, పులిహోర, సీతాఫలం లాంటి సాంప్రదాయ బద్ధమైన సద్దులను ఇతరులకు వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తీపి తిని తియ్యగా మాట్లాడు... కమ్మటిది తిని అందరితో కలిసి ఉండు అంటూ చెప్పుకున్నారు. అనంతరం బతుకమ్మను తీసుకొని నీటి లో వదిలి గౌరమ్మ తల్లి పోయిరావమ్మా మల్లొచ్చి ఏడాది మా ఇంటకి రావాలమ్మా, మా కుటుంబాన్ని చల్లగా చూడాలంటూ వేడుకున్నారు. అనంతరం తాము ఇంట్లో నుండి తీసుకొని వచ్చిన ఏడు రకాల పిండిలను ఇతరులకు ఇచ్చి తీపి తిని తీయ్యగా మాట్లాడు...నువ్వులు తిని నూరేళ్లు బతుకు అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**- అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు...**

హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల కోసం బతుకమ్మ మైదానాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరింప చేశారు. బతకమ్మ మైదానంలో మహిళలు ఆడుకోవడానికి పచ్చని తివాచీ పరిచారు. వేలాది మంది మహిళలు, ప్రజలు హాజరయ్యే ఈ బతుకమ్మ పండుగ వేడుకల్లో మహిళలు, పసి పాపలు ఉన్న తల్లులు ఇబ్బంది పడకూడదని మహిళల కోసం ప్రత్యేకంగా డ్రెస్సింగ్ రూమ్ పిల్లలకు తల్లులు పాలు ఇవ్వడానికి కోసం ప్రత్యేకంగా ఫీడింగ్ రూమును ఏర్పాటు చేశారు. హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, టౌన్ సిఐ టి. కరుణాకర్‌ల ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మహిళలు బతుకమ్మలను తీసుకొని వచ్చే మార్గంలో వాహనాలకు అనుమతి ఇవ్వకుండా మహిళలు మాత్రమే వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అందమైన బతుకమ్మలను పేర్చిన మహిళలకు మున్సిపల్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ యువనేత వొడితల ప్రణవ్ బాబు, మున్సిపల్ మాజీ పాలకవర్గం,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రతీక ఆడపడుచుల ఆత్మగౌరవ గీతిక ఐన సద్దుల బతుకమ్మ సంబరాలను అంబరాన్నంటేలా విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2లో నిర్వహించారు. బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఆడపడుచులకు సౌకర్యంగా ఉండేందుకై గ్రీన్ మ్యాట్,ఫ్లడ్ లైట్స్, డిజె సౌండ్స్ పాటు స్నాక్స్ సమకూర్చారు. పిల్లలు,పెద్దలు, ఆడపడుచులందరూ ఆడుతూ పాడుతూ గౌరమ్మ ఆరాధనలో పరవశించి పోయారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పువ్వులను సైతం పూజించే ఆచారం కేవలం తెలంగాణ ఆడపడుచులకే సొంతం అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణతో పాటు ప్రపంచంలోని నలుమూలల పలుదేశాల్లో అధికారికంగా జరుపుకుంటున్నారని, ఇది తెలంగాణ సంస్కృతి గొప్పదనమని, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో సోమవారం రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. తిమ్మాపూర్ ఎల్ఎండి కాలనీ మహాత్మా నగర్ పోరండ్ల మన్నెంపెల్లి రామకృష్ణ కాలనీ నుస్తులాపూర్, కొత్తపల్లి, రేణిగుంట గొల్లపల్లి తదితర గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. మహిళలు యువతులు చిన్నారులు బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. ఆటపాటలతో సందడి చేశారు. కోలాటం నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అర్ధరాత్రి వరకు బతుకమ్మ సంబరాలను మహిళలు జరుపుకున్నారు. మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం వైయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. సత్తుపిండి స్వీట్లను పంపిణీ చేశారు. మండలాధికారులు ఆయా గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ఏర్పాట్లు చేపట్టారు. బతుకమ్మ సంబరాలు నిర్వహించిన చోట లైటింగ్, మంచినీటి సరఫరా ఇతర వసతులు కల్పించారు. బతుకమ్మ వేడుకల్లో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిలు కాంగ్రెస్ బీఆర్ఎస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**





ఇల్లందకుంట మండలంలో గ్రామ గ్రామాన సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. అశ్వయుజ అష్టమి నాడు రంగురంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఊరి గ్రామ దేవతల వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణంలో ఉంచి బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ తీరొక్క బతుకమ్మ పాట లతో చేసిన సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు చిన్నవారి నుండి పెద్దల వరకు బతుకమ్మ సంబరాల్లో ఆడి పాడారు. ముత్తైదువులు తమ మాంగల్యం కుటుంబం క్షేమంగా ఉండాలని గౌరమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామ గ్రామాన బతుకమ్మ వేడుకలలో మహిళలు ఆనందోత్సాహాలతో పాల్గొ న్నారు. గ్రామాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్ డిజే తదితర ఏర్పాట్లను పంచాయితీ కార్యదర్శులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేశారు. మండల ఎస్సై క్రాంతికుమార్ ఎలాంటి సంఘట నలు జరగకుండా తగిన బందోబస్తును కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన గ్రూప్ 1 ఉద్యోగిని

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి కన్నం హరిణి మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం బోయిన్పల్లి అనంతపల్లి గ్రామానికి చెందిన కన్నం హరిణి 499. 5 మార్కులు, 55 వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక చేయబడి కన్నం హరిణి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా విధులలో చేరారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన సంజయ్

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన ఆరెపల్లి రాజయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజయ్య వైద్య ఖర్చుల కోసం సహాయం కోరగా బిసి ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ స్పందించారు. ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి కార్యదర్శి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి చెక్కు మంజూరు చేయించారు. సోమవారం జక్కని సంజయ్ తాడికల్‌లోని రాజయ్య స్వగృహానికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సహాయానికి రాజయ్య కుటుంబం ప్రభుత్వానికి, జక్కని సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

## దుర్గామాతను దర్శించుకున్న అడిషనల్ ఎస్పి శేషాద్రిని రెడ్డి

**సూర్య రుద్రంగి**



దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగం గా సోమవారం మానాలలో గ్రా మంలో నెలకొ ల్పిన దుర్గ దేవిని వేములవాడ అడి షనల్ ఎస్పీ శేషాద్రి రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మండల ప్రజలు బతుకమ్మ, దసరా ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అనంతరం నిర్వాహకులు అడిషనల్ ఎస్పీ శేషాద్రినీ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీనివాస్‌లను శాలువాతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.

# అయ్యో... ఇలా జరిగిందేమిటి..!!??

## - మారిన రిజర్వేషన్లతో ఆశలు గల్లంతు...

**సూర్య, హుజురాబాద్:**

ఇంతకాలం ఎలాగైనా టికెట్ సంపాదించి గెలిచి తీరాలని నెలల తరబడి ప్రయత్నం చేసి కలలు కని తీరా...! రిజర్వేషన్ల ప్రకటనతో పలువురు రాజకీయ నాయకుల ఆశలు అడియాశలు కావడంతో కలలు కల్లలయ్యాయి. హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన ఉత్సాహవంతులైన నాయకులు, సీనియర్ నాయకులు ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా సీటు సంపాదించి గెలిచి సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి కావాలనుకుని గత సంవత్సరం రోజులుగా గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తాను కూడా బరిలో ఉంటున్నానని చెబుతూ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటూ వెళ్తున్నారు. మరికొంత మంది నాయకులు మరికాస్త ముందుకు వెళ్లి తమ ప్రాంతంలోని ప్రజల ఇళ్లలో ఎలాంటి శుభకార్యాలు, అశుభకార్యాలు జరిగిన వారికి ఒక బియ్యం బస్తా ఇవ్వడం, ఆర్థిక సహాయం అందించడం, నామకరణం, నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమాలు జరిగిన ఆ ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులకు ఏదో ఒక రకంగా బహుమతులు ఇచ్చి తమను గుర్తుంచుకోవాలని చెప్పేవారు. మరికొంత మంది ఓటర్ లిస్టులను ముందే సిద్ధం చేసుకుని ఆ ఓటర్ లిస్టులో ఉన్న వారికి ఎప్పుడు ఫోన్ ద్వారా లేదా డైరెక్ట్ గా కలవడం, మాట్లాడడం చేస్తున్నారు. కాగా కొంత మంది నాయకులకు అనుకోకుండా రిజర్వేషన్లు అనుకూలించినప్పటికి పోటీదారుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో తమకు టిక్కెట్ వస్తుందో లేదో అన్న దిగులు కొంత మందిలో ఉంది. రిజర్వేషన్ల ప్రకటనతో కొంత మందికి అనుకున్న అవకాశాలు రావడంతో వారు సంతోషంగా ఉన్నారు. కానీ మరి కొంత మందిలో మాత్రం రిజర్వేషన్లు వారి ఆశలను అడియాశలు చేయగా, తాము పదవి కోసం ఖర్చుపెట్టిన డబ్బు అంతా వృధా అయిపోయిందని బాధపడుతున్నారు. ఏది ఏమైనా ఎలక్షన్ నోటిఫికేషన్ రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాల్లో వేడి పుట్టిందని చెప్పవచ్చు.



# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## - అధికారుల పాత్ర కీలకం పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించడంతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. రెండు విడతల్లో గ్రామపంచాయతీ (సర్పంచ్ వార్డు సభ్యులు)ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నవంబర్ 11 వరకు పూర్తి కానుందని వివరించారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో జిల్లాలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు విధులు సమర్థవంతంగా నిర్వహించాలి.. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన శిక్షణ సిబ్బందికి ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్, కలెక్టరేట్ ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందు ఉండాలి

## - కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్**

మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి అన్ని రంగాలలో ముందు ఉండాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం చైతన్యపురిలోని మహాశక్తి ఆలయంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్‌ను దసరా పండుగను పురస్కరించుకొని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతు మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా మున్నూరు కాపుల సంఘటితం కోసం ఒకే తాటి పైకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలన్నరు. మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలకర్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందుకు సాగి కుల అభివృద్ధికి ఐక్యతకు సంక్షేమం కోసం తోడ్పడాలని అన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుట్ట పురుషోత్తం పటేల్, రాష్ట్ర కార్యనిర్వాహన అధ్యక్షులు చల్ల హరిశంకర్ పటేల్, బుక్క వేణు గోపాల్ పటేల్, జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ పటేల్, ప్రధాన కార్యదర్శి నలువల రవీందర్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు పటేల్, రాష్ట్ర కార్యదర్శి పుదారి తిరుపతి పటేల్, దామరా కొండా సంతోష్ పటేల్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, కర్ర వెంకన్న పటేల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు వాసాల హరీష్ పటేల్, పోతాం శెట్టి వెంకటేశ్వర్లు పటేల్, అమెరి శెట్టి రామస్వామి పటేల్, కార్యానివాహన కార్యదర్శిలు బండారి రామ మూర్తి పటేల్, ఆకుల సత్యనారాయణ పటేల్, పుప్పాల రఘు పటేల్, హనుమంత్ రావు పటేల్ పాల్గొన్నారు.



# పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

**సూర్య కరీంనగర్**

బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా స్థానిక 23వ డివిజన్లోని సానిటేషన్ కార్మికులకు చీరలు, డ్రెస్సులు పాయింట్ షర్ట్స్ మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ పంపిణీ చేశారు. 2005 సంవత్సరం నుండి నేటికి 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరము పరిశుద్ధ కార్మికులకు చీరలు బట్టలు పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుంది వారు చేస్తున్న సేవకు చిన్న కానుకగా మా బాధ్యతగా ఇవ్వడం జరిగింది అని అన్నారు.



# నూతన కలెక్టర్‌కు రాజన్న ఆలయ ఈవో శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**


రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరితను వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరితకు ఈవో పూల మొక్కతో శుభాకాంక్షలు తెలిపి, ఆలయం తరపున శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. తదనంతరం ఈవో ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్‌కి అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై, ప్రస్తుత పనుల పురోగతిపై ఆరా తీశారు.



# సరస్వతీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీ దుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో ఏడవ రోజైన సోమవారం దుర్గా భవానీ అమ్మవారు సరస్వతీ అలంకరణలో హంస భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుష్షష్ఠ్యుపచార పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహెూమం నిర్వహించి అమ్మవారికి గంగా హారతులిచ్చారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు, ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, మాజీ కార్పోరేటర్లు వంగళ శ్రీదేవి, అన్నప్రసాద ట్రస్టు బ్యాధ్యులు తొడుపునూరి వేణుగోపాల్, పల్లెర్ల శ్రీనివాస్, పడకంటి వినోద్, మోటూరి అంజనేయులు భక్తులు పాల్గొన్నారు.



# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం. హరిత

## - శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా ఎం. హరిత బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం ఆమె జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్‌లో కలెక్టర్ ఎం.హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.





అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఓ రాం రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ

**సూర్య, వీణవంక**

తెలంగాణ మహిళలు ఆనందోత్సాహల మధ్య జరుపుకునే సద్దుల బతుకమ్మ సోమవారం వీణవంక మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ ఆడే స్థలాల వద్ద మహిళలు, ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ ఆడుకునే స్థలం వద్ద జీపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ ఆడే స్థలాన్ని శుభ్రం చేసి బతకమ్మలాడుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడమే కాకుండా మహిళల కోసం సౌండ్ బాక్స్‌లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు ఆడుకోవడంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్, సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, రఘుపాల్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డిలు పాల్గొని సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.









# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సోమవారం రాత్రి మహిళల సంతోషాల మధ్య పిల్లల కేరింతల మధ్య అట్టహాసంగా ముగిసాయి. బతుకమ్మ..... బతుకమ్మ ఉయ్యాల.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి... చందమామ... ఎన్ని జాములాయి చందమామ..., శ్రీలక్ష్మి ని మహిమలు గౌరమ్మ... నిత్యమై తోచునమ్మ గౌరమ్మ... అంటూ మహిళలు లయబద్ధంగా చేతులతో చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ ఆడుకున్నారు.































# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి**

**సూర్య తిమ్మాపూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా సోమవారం కొత్తపల్లిలో ఆశావహులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రామం నుండి బీజేపీ కి ఓట్లు సాధించిన విషయం కార్యకర్తలు మర్చిపోవద్దని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి గెలిచే దిశగా వాడుకోవాలని సూచించారు. అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలన పై ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, భూంరెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, దిలీప్, కుంభం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సుగుణాకర్, కోతి రాజు, దేవేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## న్యూజిల్యాండ్ లో ఘనంగా "బతుకమ్మ" వేడుకలు

**సూర్య కరీంనగర్**

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిల్యాండ్ ఆధ్వర్యం లో ఆక్లాండ్ నగరం లో అంగరంగ వైభవంగా "బంగారు బతుకమ్మ" కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకులు, మాజీ MLA రసమయి బాలకిషన్ , మాజీ MLC కర్నే ప్రభాకర్ అలాగే ప్రముఖ మూవీ సింగర్ "స్ఫూర్తి జితేందర్ " పాల్గొని వారి సందేశాన్ని, శుభాకాంక్షలు తెలియచెయ్యడమే కాకుండా.., రసమయి తెలంగాణ ఉద్యమ పాటలు., స్ఫూర్తి బతుకమ్మ పాటల తో ప్రవాస తెలంగాణ ఆడబిడ్డలు ఆడి పాడి , గౌరమ్మ తల్లి పూజలతో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించుకొని విజయవంతం చేసుకున్నారు అసోసియేషన్ అధ్యక్షులు కోడూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మొదటి సారి రసమయి న్యూజీలాండ్ రావడం వలన పెద్ద ఎత్తున తెలంగాణ బిడ్డలు వారిని కలుసుకొని ఫోటోలు దిగి సంతోషాన్ని తెలియచేసారు . ఈ కార్యక్రమానికి ప్రవాస తెలంగాణ నాయకులు పట్లోళ్ల నరేందర్ రెడ్డి, మేకల ప్రసన్న కుమార్ , రోహిత్ రెడ్డి తమ్మినేని, ధర్మందర్ అల్లే, జగదీశ్వర్ రెడ్డి పట్లోళ్ల తో పాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విశ్వనాథు బాల, విజేత యాచమనేని, వర్ష పట్లోళ్ల, స్వాతి మేకల, లింగం గుండెల్లి, కావ్యా మాశెట్టి, విశ్వనాథ్ అవిటి, రవి కుమార్ వట్టం, శశికాంత్ గున్నల, రమేష్ మెరుగు, విజయ్ శ్రీరామ్, మధు ఎర్ర, కిరణ్మయి , శైలజ బాలకుల్ల, రమేష్ రెడ్డి రామిండ్ల, హరీష్, శ్రీనివాస్ గాజుల, కిరణ్ కుమార్ కొమ్ముల, సందీప్ నాగుల, ప్రమోద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పేటను సందర్శించిన అధికారులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలోని మాచినపల్లి కి వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి ధ్వంసం అయిన రోడ్డును పరిశీలించడానికి సోమవారం పంచాయతీరాజ్ శాఖ డిఈ ప్రకాష్ సందర్శించి పరిశీలించారు. రోడ్డు పక్కన బావి ఉండడం వల్ల రోడ్డు పాక్షికంగా దెబ్బతిందని, దీని నివారణకు బావిని పూడ్చాలన్న గ్రామస్తుల కోరికను ఆయన పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి అమలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి చందుపట్ల జనార్ధన్, దేవునూరి కిరణ్, కంకణాల పర్శురాములు, దేవునూరి రవీందర్, మాజీ ఎంపిటిసి నరకుడు సామెల్, నందిపేట పరమేశ్వర్, కాలేశ్వరం సాల్మోన్, దేవునూరి బాబు, వెన్నంపెల్లి నాగరాజు, మంతెన సురేందర్, మామిడి రమేష్, కలకోట సమ్మయ్య, ఎల్కపల్లి మనీ, నరకుడు దేవయ్య, ఎల్కపల్లి సంజీవ్, ఎల్కపల్లి గవాస్కర్, దేవునూరి బిక్షపతి, గాజుల కుమారస్వామి, దేవునూరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





## వైద్య విద్యార్థిని కి సన్మానం చేసిన బీజేపీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి చెందిన ఇనుకొండ స్వప్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో MBBS సీటు సాధించిన సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి నేతృత్వం లో నాయకులు సోమ వారం సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఇతర రాష్ట్రాలలో సంచార జీవనం చేస్తూ కుటుంబాలను పోషించుకునే బేడ బుడిగె జంగం కులానికి చెందినటువంటి ఇనుకొండ రమేష్ – రాజేశ్వరి దంపతుల కూతురు మొదటి ప్రయత్నం లోనే వైద్య విద్య లో సీటు సాధించడం పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీటు సాధించడం లో తల్లిదండ్రుల కృషి ఉందని అందుకే ప్రతీ తల్లిదండ్రులు బిడ్డల యొక్క అభివృద్ధి విషయం లో పట్టించుకోవాలని సూచించారు. వైద్య విద్య లో సీటు సాధించడం లో తనకు వెన్నంటి ఉండి సహకరించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేస్తున్నట్లు స్వప్న తెలిపారు. తనకు అభినందనలు తెలిపిన గ్రామస్తులకు భవిష్యత్ లో అండగా ఉంటానని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు రేగూరి సుగుణాకర్, వేల్పుల ఓదయ్య, ఎడ్ల భూంరెడ్డి, కోతి రాజు, కిన్నెర ముత్తిలింగం, ఇనుకొండ విట్టల్, కుటుంబ సభ్యులు ఇనుకొండ సంపత్, ఇనుకొండ నరేష్, రాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చుతున్న సీఎం రేవంత్ రెడ్డి

**- కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**



పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకారం చేస్తున్నారని, కరీంనగర్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. సోమవారం చెర్లబుత్కూరు గ్రామంలో 194 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను ఆయన అందజేశారు. గ్రామస్తులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దసరా కానుకగా సీఎం రేవంత్ రెడ్డి కరీంనగర్ నియోజకవర్గానికి 4 వేల ఇండ్లను మంజూరు చేశారని, త్వరలోనే అదనంగా మరో 4 వేల ఇండ్లను ఆమోదిస్తారని తెలిపారు. వచ్చే దసరా నాటికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ పేరుతో ప్రజలకు మోసం చేశారని రాజేందర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు చాకచక్యంగా కనుగొన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులు చేసిన ఫిర్యాదుల ఆధారంగా ఈ సెల్‌ఫోన్లను గుర్తించామని కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి సోమవారం వెల్లడించి పోయిన సెల్‌ఫోన్లను బాధితులకు తిరిగి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో పోలీస్ శాఖ సాంకేతిక నైపుణ్యం, సమర్థతను ప్రదర్శించింది.

## స్నేహితుని కుటుంబానికి " ఆర్థికంగా చేయూత"

**- మానవత్వం చాటుకున్న "స్నేహబంధం"**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం మోతే గ్రామానికి చెందిన బత్తిని తిరుపతిఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రుద్రారం హై స్కూల్199 94బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక చేయూతనిచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు... 17001 50 కిలోల బియ్యం మృతుడు తిరుపతి భార్య మనోజ కు అందజేశారు. మృతుడు కుమారుడు లిహన్ ఒకటవ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి చదువుల కోసం కూడా చేయుతనిస్తానని స్నేహబంధం తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు సిరిపురం రాజేశం బొద్దుల ప్రవీణ్ బత్తిని శ్రీనివాస్ భోగ మనోహర్ నేరెళ్ల రవీందర్ మాజీ సర్పంచి అంబటి నారాయణ మాజీ ఎంపీటీసీ బత్తిని మునయ్యమిత్రులు కొలిపాక మల్లేశంవేముల మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు. చిన్నప్పటి స్నేహితులు కష్ట కాలంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక చేయుత ఇవ్వడానికి శ్రీకారం చుట్టడం పట్ల ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు అభినందన తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన విద్యార్థులు రాణి కళ్యాణి నాగమణి సుగుణ సుధాకర్ బండారు శేఖర్ సిరిపురం రాజేశం వేముల మార్కండేయులు టెన్త్ విద్యార్థులు 30 సంవత్సరాల క్రితం చదువుకున్న రుద్రారం హై స్కూల్ విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచారు. ఆపదలు అండగా నిలుస్తూ తన స్నేహ భావాన్ని విద్యార్థులు మర్చిపోలేకుండా చాటుకోవడం ప్రజల అభినందించారు..

## గ్రూప్ - 2లో ఎక్సైజ్ ఎస్ఐగా కిషోర్ ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల విడుదల అయిన గ్రూప్ – 2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్ఐ గా హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన మొగిలిచెర్ల కిషోర్ ఎంపికయ్యారు. మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన కిషోర్ విద్య పట్ల ఆసక్తి చూపుతూ చిన్నప్పటి నుంచే ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా కృషి చేశాడు. 2017లో పోలీస్ శాఖలో టిఎస్ఎస్పీ కానిస్టేబుల్ గా, 2020, 2024లో సివిల్ కానిస్టేబుల్, 2019 పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలు సంపాదించాడు. తాజాగా విడుదలైన గ్రూప్ – 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపిక కావడం జరిగింది. ఒకరే ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ద్వారా తన పట్టుదల, శ్రమ ఫలిస్తే ఎలా విజయాన్ని అందుకోవచ్చో కిషోర్ నిరూపించాడు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న యువతకు ఆయన విజయగాథ ప్రేరణగా మారింది. ఐదు ఉద్యోగాలు సాధించిన కిషోర్ ను గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

## చొప్పదండిలో రాంలీల ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య, చొప్పదండి**

విజయదశమి పురస్కరించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 2న రాంలీల నిర్వహించేందుకు సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించిన అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంలీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ మాట్లాడుతూ రాంలిలా ఉత్సవానికి ముఖ్యవక్తలు గా జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు %ణతీ%. వడ్లూరి ఆంజనేయ రాజు, ప్రముఖ సంగీత దర్శకులు హనుమాన్, మిరాయి సినిమాల ఫేమ్ గౌర హరి హాజరు కానున్నారని తెలిపారు. అలాగే సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి రాంబాణం సందిస్తారని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవం లో హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమూరి రమేష్, బత్తిని ప్రశాంత్, గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, చిలుకునూరి మహేష్ నాయకులు గుర్రం ఇంద్రసేనా రెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, మోగిలి మహేష్, సారయ్య, కిట్టు గౌడ్, చెట్ల రాంకిషన్, కొక్కుల కనకయ్య, గుర్రం ఆనంద రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉడుత శంకరయ్య, వడ్లూరి సుధాకర్, సంగ నరేష్, దండే రవీందర్, మహేష్, అనుమండ్ల సత్యం, చల్ల అనూష్, పొన్నాల తిరుపతి, గుండేటి వెంకటరమణ, జిట్ట కుమార్, గుర్రం సమర్, అనుకారి సాయికృష్ణ, తాడూరి రామకృష్ణ శివ కృష్ణ, అర్ధవెల్లి శ్రీనివాస్, జాగిరి రాజేందర్, సిరిపురం శ్రీనివాస్, అజయ్, మహేష్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా 'ఆది' ఆడుగులు

**- వేములవాడ నియోజవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు - ఈజిఎస్ నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు**

**- నిధుల మంజూరిపై ప్రజల హర్షం- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు**

**సూర్య, వేములవాడ:**
వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమలకు నిధులు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వివిధ సందర్భంగా నియోజకవర్గ పర్యటనలో ఆయా మండల పరిధిలో ప్రజలు పలు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా, వెంటనే వాటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. అంగన్వాడీ భవనాలకు 3 కోట్ల 48 లక్షల నిధులు, రుద్రంగి మండల పరిధిలో నూతన అంగన్వాడి సెంటర్ల నిర్మాణానికి 1 కోటి 8 లక్షలు నిధులు, రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి రుద్రంగి-4, హనుమాన్ తండా కిమ్యానాయక్ తండ మానాల మానాల-2,మంగ్లీతండా రూపులతండా-2, వీరుని తండా లలో అంగన్వాడి భవన నిర్మాణాలకు 1 కోటి 8 లక్షలు నిధులు మంజూరు చేశారు.

**- కొనారావుపేట మండలం**
కోనరావుపేట మండల పరిధిలోని కోనరావుపేట, నిజామాబాద్, ధర్మారం, గొల్లపల్లి, మర్తన్నపేట-2, నిమ్మపల్లె-3 గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 96 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

**- చందుర్తి మండలం**
చందుర్తి మండల పరిధిలో చందుర్తి కొత్తపేట మల్యాల గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 36 లక్షలు నిధులు మంజూరు చేశారు.



**- వేములవాడ అర్బన్ మండలం**
వేములవాడ అర్బన్ మండల పరిధిలో అనుపురం ఆరేపల్లి రాజా నగర్ (మారుపాక) గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 36 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

**- వేములవాడ రూరల్ మండలం**
వేములవాడ రూరల్ మండల పరిధిలో లింగంపల్లి నమలిగుండుపల్లి, నూకలమర్రి గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 36 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది.

**- మేడిపల్లి మండలంలో**
ఎస్సి కాలనీ, భీమారం మండలం పసునూరు గ్రామంలో, కథలపూర్ మండలం అంబారిపేట గ్రామంలో 36 లక్షలతో 3 అ%శీ%గన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు అయ్యాయి.

**- నూతన గ్రామ పంచాయతీ నిర్మాణంకు 80 లక్షల నిధులు మంజూరు**
వేములవాడ రూరల్ మండలం తుర్కాశి నగర్,వట్టెముల గ్రామపంచాయతీల నిర్మాణం కోసం 40 లక్షలు వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామపంచాయతీ నిర్మాణానికి 20 లక్షల కోనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామపంచాయతీ నిర్మాణం కోసం 20 లక్షల నిధులు మంజూరు చేశారు.
చందుర్తి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరి గోడ నిర్మాణం కోసం 12 లక్షల 50 వేలు కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 19 లక్షల 60 వేల నిధులు, కథలాపూర్ మండల కేంద్రంలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాల కోసం 17 లక్షల 50 వేలు నిధులు మంజూరు చేయడం జరిగింది. కాగా, నిధులు మంజూరీకి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పూలతో పుడమితల్లి పులకించేలా...

**- అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**
**సూర్య-పెద్దపల్లి రూరల్**



మహిళలంతా భక్తిశ్రద్ధలతో అందంగా బతుకమ్మను పేర్చి... సాయంత్రం వేళ తీరొక్క పూలతో పేర్చిన ఆ బతుకమ్మను విశాలమైన ప్రదేశంలో ఉంచి కోలాటాలు ఆడారు. సింగిడిలోని రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఊరేగింపుగా వస్తున్న ఆ ఆడబిడ్డల కోలాటాలు అలరించాయి. పండు ముసలమ్మ సైతం వీధుల్లోకి వచ్చి బతుకమ్మ ఆట ను తిలకించారు. భూదే వీ పులకించేలా సద్దుల బతుకమ్మ సంబురాలు జరిగాయి. రంగురంగుల పూలు... అగరుబత్తుల వాసనలు... ఆడబిడ్డల పట్టు చీరల మెరుపులు... ఆభరణాల ధగధగలు.. అచ్చమైన ఈ పల్లెపండుగ తెలంగాణ అస్తిత్వానికే ప్రతీక.

**- ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ..**
విశాలమైన ప్రదేశంలో తొలుత వెంపలి చెట్టును నాటి... దానిపై పసుపు కుంకుమను చల్లి అనంతరం బతుకమ్మలను ఆ చెట్టు చుట్టూ చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరి చేయి ఒకరు పట్టుకొని కోలాటాలు ఆడారు. మరికొందరు చేతిలో రెండు కర్రలను పట్టుకొని కోలాటం ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో...., ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్కజాములాయే చందమామ..., పసుపుల పుట్టింది గౌరమ్మా... పసుపుల పెరిగింది గౌరమ్మా... అంటూ చప్పట్లతో కష్టసుఖాలను తెలియజేసే జానపద పాటలు పాడారు. బంధాలు, అనుబంధాలు, కష్టసుఖాలను తెలియజేసే పాటలు పాడారు. పిల్లాపెద్దా కలిసి ఐక్యతా, సోదరభావం, ప్రేమానురాగాలతో జరుపుకుంటారు. ఈ క్రమంలో వరుసైనవాళ్లు కాసేపు ఆటలాడుకున్నారు. పోయి రావమ్మ బతుకమ్మ ...పోయి రావమ్మా అంటూ.... మళ్ళీ ఎప్పుడు వస్తావు బతుకమ్మ...అని పాడుతూ చెరువులో వేసి మహిళలు వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు.

## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రామ్.

**- ఎస్ ఐ అనిల్ కుమార్**
**సూర్య గంభీరావుపేట**




నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రామ్ నిర్వహిస్తు న్నామని ఎస్ ఐ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రామ్ నిర్వహించారు. ప్రజల రక్షనే పోలీసుల బాధ్యత అని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని అన్నారు గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినటలయిన, అనుమాన స్పదంగా కనబడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తం గా ఉండాలని, సైబర్ మోసలకు గురైతే వెంటనే 1930 కు సమాచారం అందిచాలని ఎస్ ఐ అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కష్టపడి చదివి గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన కూలి బిడ్డ యువతకు ఆదర్శం..

**- పద్మశాలి సేవా సంఘం గ్రామ అధ్యక్షులు మేరుగు రమేష్**
**సూర్య జూలపల్లి**



మండల కేంద్రానికి చెందిన పేదింటి నేతన్న బిడ్డ దేవసాని వెంకటేశ్ గ్రూప్-2 లో ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడని పద్మశాలి సేవా సంఘం గ్రామ అధ్యక్షుడు మేరుగు రమేష్ అన్నారు.జైళ్ల శాఖలో జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. జైళ్ళ శాఖలో కీలక జిల్లా స్థాయి ఉద్యోగం సాధించి గ్రామానికి రాగా అందెపల్లె వీధి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కరతాల ధ్వనులతో స్వాగతం పలికారు. వెంకటేష్ తో పాటు కూలి చేస్తూ కొడుకును చదివించిన లక్ష్మిని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మేరుగు రమేష్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చిన్నతనంలోనే తండ్రి( దేవసాని రాజేశం )మరణించగా తల్లి లక్ష్మి కూలి పనులు చేస్తూ వెంకటేష్ ను చదివించగా పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకునే స్తోమత లేక ఇంటి వద్దనే కష్టపడి పట్టుదలతో చదువుకుంటూ ఉద్యోగం సాధించి యువతకు స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దీకొండ ఆంజనేయులు,రమేష్,బైరి భూమయ్య, వెంగళ వెంకటేశం,సాగర్, ఉప్పుల శ్రీకాంత్,అమరగాని శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ప్రణవ్

**సూర్య, ఇల్లందకుంట**



సద్దుల బతుకమ్మ సందర్భంగా సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో మహిళలతో కలిసి ఆడి పాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలను హుజురాబాద్ నియోజకవర్గ ఆడపడుచులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, మహిళలందరూ సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటున్నారని, ఈ సందర్భంగా మహిళలకు నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు, మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా రాష్ట్రంలో ఎన్టీపీసీ అధికారులతో ఈడి భేటీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %do% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ సోమవారం ఒడిశా రాష్ట్రంలోని ఎన్టీపీసీ తాలచర్, కణిహ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. నరసింహారెడ్డి, సిజిఎం (ఓఅం డ్ఎం ) సత్యరామకృష్ణతో ముఖ్యమైన చర్చలు జరిపారు. నైనీ బొగ్గు గని నుంచి ఎన్‌టిపిసి కణిహ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా సాధ్యతపై సవివరంగా చర్చ నిర్వహించారు. నైనీ గని కణిహ ప్లాంట్‌కు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, ఆ ప్లాంట్ (6ఐ500, 3000 మెగావాట్లు) సంవత్స రానికి 17 మిలియన్ టన్నుల బొగ్గు వినియోగిస్తోందని, నైనీ గని నుంచి వచ్చే జి10/జి11 గ్రేడ్ బొగ్గు ఎన్‌టిపిసి అవసరాలకు పూర్తిగా అనువుగా ఉండనుందని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ప్రాథమికంగా ఎన్‌టిపిసి నైనీ నుంచి బొగ్గు కొనుగోలు చేయడానికి అంగీకారం తెలిపి, సరఫరా రవాణా వ్యవస్థను సమర్థవంతంగా రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా మరో 800 మెగావాట్ల యూనిట్ పైప్ లైన్ ను విస్తరించే పనులు ప్రారంభమైనందున, రాబోయే కాలంలో బొగ్గు అవసరం మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రస్తుతం తాలచర్‌లోని ఎంసిఎల్ గనుల నుంచి సరఫరా అవుతున్న బొగ్గుతో పాటు, నైనీ గని నుంచి బొగ్గు సరఫరా ప్రారంభమైతే ఎన్‌టిపిసికి విశేషమైన ప్రయోజనం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ భేటీ విజయవంతం కావడానికి కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %do% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ కృషి, సమన్వయంతో కీలకపాత్ర పోషించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎంపీటీసీ,జడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్సీఈ) రాణికుముదిని వెల్లడించారు. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తొలి రెండు దశల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలు మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఎంపిటిసి, జడ్పిటిసి లకు అక్టోబర్ 23న తొలి విడత 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు తొలి విడత అక్టోబర్ 31న రెండో విడత నవంబర్ 4న మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామపంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ జడ్పిటిసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈరోజు నుండి మోడ్ అఫ్ నోటిఫికేషన్ అమలులో ఉన్నందున పోస్టర్స్, వాల్ రైటింగ్స్, బ్యానర్లు తొలగింపునకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఈరోజు నుండి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో మదన్ మోహన్ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుని కూతురు....డి.ఎస్.పి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కార్మికుని కూతురు డి.ఎస్.పి గా ఎంపికైంది. రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన ఓసీపీ-1 సింగరేణి కార్మికుడు గుడెల్లి రాజేశం-రాణి కూతురు గుడెల్లి సృజన ఇటీవల విడుదలైన టీఎస్ పీఎస్ సీ గ్రూప్-1 పరీక్ష ఫలితాలలో 35వ ర్యాంకు సాధించింది. దీంతో ఆమె డి.ఎస్.పి గా నియామకం అయింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డి.ఎస్.పి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె డి.ఎస్.పి గా ఎంపిక కావడం పట్ల మాజీ జెడ్పిటిసి మేదరవేన శారద కుమార్ యాదవ్ , మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్ , చిందం రమేష్, విజ్జగిరి భూమన్న, చేలుకల జోహార్ తో పాటు పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# చల్లగా చూడు... గౌరమ్మ తల్లి....!!

## - అట్టహాసంగా ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు







**సూర్య, హుజురాబాద్**

తొమ్మిది రోజులపాటు తెలంగాణ మహిళలు భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు సోమవారం సద్దుల బతుకమ్మ పండుగతో ముగిసాయి. ఆశ్వయుజ అమావాస్య రోజు నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజుల పాటు రోజుకో తీరు పేర్లతో బతుకమ్మలను పేరుస్తూ చివరి రోజైన అష్టమి రోజున సద్దుల బతుకమ్మ పేరుతో సాంప్రదాయబద్ధంగా మహిళలు ఆడుకుంటారు. హుజురాబాద్ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సోమవారం రాత్రి మహిళల సంతోషాల మధ్య పిల్లల కేరింతల మధ్య అట్టహాసంగా ముగిసాయి. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు గునుగు పువ్వు, తంగేడు పువ్వు, బంతి పువ్వు, చామంతి పువ్వు, కట్లపువ్వు, తామర పువ్వు లాంటి అనేక పువ్వులతో బతుకమ్మను పేర్చి పైన గౌరమ్మ పెట్టి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని మహిళలు వేడుకున్నారు.




## ఐసిఎంఎఐ కోర్సు పూర్తి చేసిన రెబాలా

**సూర్య, హుజురాబాద్**

అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయిలో జరిగే "ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా" (ఐసిఎంఎఐ) కోర్స్ ను హుజురాబాద్ పట్టణం మామిండ్ల వాడకు చెందిన రెబాలా సయ్యద్ ఉత్తీర్ణురాలైంది. హుజురాబాద్ పట్టణా నికి చెందిన సయ్యద్ రియాజుద్దీన్ సెక్రటేరియట్ లో ఉద్యోగిగా పనిచేస్తు న్నాడు. ఆయన కుమార్తె రెబాలా సయ్యద్ బాల్యం నుండే చదువులో మంచి ప్రతిభ కనబరిచేది. డిగ్రీ తర్వాత ఢిల్లీలో నాలుగేళ్ల ఐసిఎంఎఐ కోర్సు చదివి ంది. ఇందులో సిఎంఏ ఫౌండేషన్ కోర్స్ ఒక ఏడాది, సిఎంఏ ఇంటర్మీ డియట్ ఒక ఏడాది, సిఎంఏ ఫైనల్ రెండు సంవత్సరాలు ఉంటుంది. ఈ పరీక్షలకు హాజరు కావడం అంటే సాహసం చేయడమే. ఈ పరీక్ష అత్యంత కఠినంగా ఉంటుంది. ఈ పరీక్షలో కేవలం అతి తక్కువ మంది ఉత్తీర్ణుల వుతారు. ఈ అరుదైన ప్రతిష్టాత్మక కోర్సు పూర్తి చేసిన వారికి మల్టీ నేషనల్ కంపెనీలలో ఉన్నతమైన అవకాశాలు లభిస్తాయి. ప్రసిద్ధ కంపెనీలలో అవకాశాలు దక్కనున్నాయి. చార్టెడ్ అకౌంటెన్సీ కంటే అత్యున్నతమైన కోర్సుగా దీన్ని భావిస్తారు. రెబాలా రోజుకు 16 గంటలు చదివి ఐసిఎంఎఐ ఉత్తీర్ణురాలైంది. ఇటీవలే ఐసిఎంఎఐ లో జరిగిన కాన్వోకేషన్ లో పట్టాను అందుకుంది. రెబాలా తాత, రియాజ్ తండ్రి దివంగత సయ్యద్ గౌసొద్దీన్ స్థానిక మండల పరిషత్ (పూర్వ బ్లాక్ కార్యాలయం)లో పనిచేసే వారు. అలాగే వ్యాపారవేత్తగా కూడా అందరికి సుపరిచితులు. రెబెలా బాబాయ్ గయాసుద్దీన్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసే ఉద్యోగ విరమణ పొందారు. మరో బాబాయ్ ఫయాజ్ వ్యాపారవేత్తగా ఉన్నారు. రెబాలా పదో తరగతి వరకు హైదరాబాద్ అబిడ్స్ లోని రోసరీ కాన్వెంట్ హైస్కూల్ లో ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణగూడ లోని తపస్యా కాలేజ్ ఆఫ్ కామర్స్ లో డిగ్రీలో బీకాం కోర్సు నారాయణగూడ లోని వెంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాల పూర్తి చేసింది. ప్రస్తుతం ఢిల్లీలోని ఐసిఎంఎఐ పరీక్ష ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. కాగా దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలో ఐసిఎంఏఐ ఉత్తీర్ణత పొందిన రెబాలను ఈ ప్రాంత విద్యాభిమానులు అభినందించారు.

## పదవీ విరమణ పొందిన డిప్యూటీ సూపరింటెండెంట్ క్లర్క్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్ క్లరికల్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన నిడదవోలు నాగరాజు ని ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఐఎన్టియుసి నాయకులు గునిగంటి వెంకటస్వామి గౌడ్, కొలిపాక సారయ్య, తోకల ప్రవీణ్ రెడ్డి, ఎనగందుల సదానందం, కుమ్మరికుంట రవీందర్, తిరుపతి రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు నక్క రమేష్, ఏ.శ్రీనివాస్, సల్ల శేఖర్, కముజు శ్రీనివాస్, భాస్కర్, చిప్పరి శ్రీనివాస్, అధికారులు ఉదయ్ భాస్కర్, జి.ఎస్.నసీర్ అహ్మద్, జీ.వి.సత్యనారాయణ, కోక సాయి స్వరూప్, సివిల్ సూపర్వైజర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ రామగుండం-3 %డ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గౌరవ అతిథులుగా రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకర రావు, ఏపీఏ జిఎం సతీమణి కొలిపాక వెంకటలక్ష్మి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దేవతలుగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. బతుకమ్మ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని, ప్రతి దేవుడికి పూలతో పూజిస్తామని, కానీ అవే పూలతో కూడిన,వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మను దేవత లా పూజించడం ఈ పండుగ గొప్పతనమని అన్నారు. అందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికార ప్రతినిధి బి.సుదర్శనం, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు , సేవా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అజీజ్ సేవలు గణనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ ట్రాన్స్మిషన్ సెక్షన్ లో పనిచేస్తున్న ఎస్ఈ ఎండీ.అజీజ్ సేవలు గణనీయమని ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ లు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ నుండి ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ కు బదిలీ పై వెళుతున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బేస్ వర్క్ షాప్ హెచ్ఓడి జీవీ.సత్యనారాయణ, ఐఎన్టియుసి నాయకులు జక్కుల దామోదరరావు, ఫిట్ సెక్రెటరీలు ఎనగందుల సదానందం, నక్క రమేష్, అధికారులు రఘు కుమార్, సూపర్వైజర్లు వెంకటరాజం, ఆర్.రాజేందర్, కాంతాల కిషన్ రెడ్డి, మల్లేశం, సెక్షన్ ఉద్యోగులు మందల శ్రీనివాస్ రెడ్డి, బెజ్జాల దిలీప్ కుమార్, సుంకు వెంకటేశ్వర్లు, పాయం వెంకటేశ్వర్లు, అవనిగంటి శ్రీనివాస్, ఎండీ.సిరాజుద్దీన్, ఎం.రమేష్, ఎండి.అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న బల్మూరి

**సూర్య, ఇల్లందకుంట**



సద్దుల బతుకమ్మ సందర్భంగా సోమవారం టీ పీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్ఎల్సి బల్మూరి వెంకట్ ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో మహిళలతో కలిసి ఆడి పాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలను హుజురాబాద్ నియోజకవర్గ ఆడపడుచులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, మహిళలందరూ సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటున్నారని, ఈ సందర్భంగా మహిళలకు నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇల్లందుకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### - ఆటపాటలతో బతుకమ్మను సాగనంపిన మహిళలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సద్దుల బతుకమ్మ వేడుకలు జిల్లాలో సోమవారం ఘనంగా జరిగాయి. జగిత్యాల మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని చింతకుంట, మోతె చెరువు, తదితర ప్రాంతాల్లోని బతుకమ్మ ఘాట్ ల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక చోట చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం స్వీట్లు, పిండి వంటలు ఆరిగించి సంబరాలు చేసుకున్నారు. అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డి ఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో పట్టణ సిఐ కరుణాకర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్

### - పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ బతుకమ్మ

**సూర్య, వీణవంక**



ప్రపంచంలో పూలను దైవంగా భావించి తొమ్మిది రోజులు దైవంగా కొలుచుకొని మళ్ళీ అదే పూలను ప్రకృతి ఒడిలోకి పంపించే గొప్ప పండుగ బతుకమ్మ అని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక, నర్సింగాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మహిళలతో బతుకమ్మ ఆడుతూ వారికి ఉత్సాహాన్ని కలిగించారు. ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఎస్ఐ ఆవుల తిరుపతి దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సింగరేణిలో అక్టోబర్-2న గాంధీ జయంతి, దసరా సెలవు ఒకే రోజు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో అక్టోబర్-2న గాంధీ జయంతి సందర్భంగా యాజమాన్యం సెలవును ప్రకటించింది. అదే విధంగా ఇదే రోజు దసరా కావడంతో సెలవును ప్రకటించింది. రెండు పండుగలకు ఒకే సెలవు దినంగా రావడం జరిగింది.

# అల్లర్లను ప్రేరేపించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్




**సూర్య, జగిత్యాల**

నేపాల్‌లో జరిగిన ఘటన లాంటివి భారత్‌లో కూడా జరగొచ్చు అని రాహుల్ గాంధీ ప్రకటించిన రెండు రోజులకే లద్దాక్‌లో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీయే కావాలని ప్రణాళిక ప్రకారం అల్లర్లను సృష్టించినట్టు అనుమానం కలుగుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఆరోపించారు. లద్దాక్‌లో చోటు చేసుకున్న అల్లర్ల ఘటన పై స్పందించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్, బిజెపిలపై చేసిన వ్యాఖ్యలు దేశంలో అల్లర్లను విద్వేషాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. ఆర్ఎస్ఎస్ అనేది దేశభక్తులను జాతీయ వాదులను తయారు చేసే గొప్ప పరిశ్రమ అని అలాంటి సంస్థపై నిందలు వేయడం సరికాదని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఉత్తరభారతం అతలాకుతలం అయితే ఆర్ఎస్ఎస్ సైనికులు చేసిన సేవలు చిరస్మరణీయమని దేశంలో ఎక్కడ జాతీయ విపత్తులు సంభవించిన ముందుండి సేవలందించే సామాజిక సేవా సంస్థపై స్వార్థ ప్రయోజనాల కోసం నిందలు వేయడం సరికాదన్నారు. గత వారం రోజులు క్రితం నేపాల్‌లో జరిగిన ఘటన లాంటివి భారత్ లో కూడా జరగొచ్చు అని రాహుల్ గాంధీ ప్రకటించిన రెండు రోజులకే ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీయే కావాలని ప్రణాళిక ప్రకారం అల్లర్లను సృష్టించినట్టు అనుమానం కలుగుతుందని అన్నారు. జైలుకెళ్లిన వాంగుచుక్ ఉద్యమనేత కాదని అతనికి పాకిస్తాన్ తో సంబంధాలు ఉన్నాయని నిర్ధారణ అయ్యాకనే చట్టం తన పని తాను చేసిందని రాహుల్ గాంధీ తెలుసుకోవాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న వేళ ఆర్ఎస్ఎస్ ను బదనాం చేయడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడితే సోనియా గాంధీ పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడుతుండడం చూస్తే మా ఏక్ నెంబర్ బేటా దస్ నెంబర్ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఆసియా కప్ మ్యాచ్ ఫైనల్లో భారత్ విజయం సాధిస్తే దేశంలోని సెలెబ్రిటీలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేస్తే కనీసం రాహుల్ నోరు విప్పక పోవడం పాకిస్థాన్ పట్ల అతనికి ఉన్న ప్రేమకు నిదర్శనమని అన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం

**సూర్య, వేములవాడ**



దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయ దర్శనానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తిని సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో బార్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, గుజే మనోహర్, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, బోయినపల్లి**



ఆస్ట్రేలియాలోని బ్రిస్బెన్ నగరంలో ఇటీవల జరిగిన బతుకమ్మ వేడుకలను ముగించుకొని నేడు స్వదేశానికి తిరిగి వచ్చిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యమును శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన బోయినిపల్లి కాంగ్రెస్ నాయకులు.

## సింగరేణి ఈపీ ఆపరేటర్ కొడుకు అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్

**సూర్య-గోదావరిఖని**

ఇటీవల విడుదలైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పోస్టుల తుది ఫలితాలను ఇక్కడి సింగరేణి ఉద్యోగి తుంగపిండి ఆనంద్ కుమారుడు శివశంకర వరప్రసాద్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ ఉద్యోగం సాధించాడు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ శివశంకర వరప్రసాద్ ను ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించి సింగరేణి పిల్లలుగా చరిత్ర సృష్టించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధికారులు రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, మల్లేష్, రమేష్ కుమార్, మల్లేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1 క్లర్క్... గ్రూప్-2 అధికారిగా నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బోగ సతీష్ గ్రూప్-2కు ఎంపికయ్యారు. గ్రూప్-2లో మెరిట్ సాధించి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా నియామకం అయ్యారు. బోగ సతీష్‌ను స్థానిక అధికారులు, కార్మికులు అభినందించారు.

## అడిషనల్ అడిషనల్ కలెక్టర్‌తో ఈవో రమాదేవి భేటీ

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి జిల్లా అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్‌ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో ఆలయ తరపున స్వామి వారి ప్రసాదాన్ని అడిషనల్ కలెక్టర్‌కి అందజేయగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గోశాల పర్యవేక్షకులు విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టలపై ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలి

**సూర్య, ఎలిగేడు**




చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని నాయిబ్ తహసీల్దార్ గిరి అన్నారు. మండలంలోని రాములపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనాపై అరా తీశారు. ఈ సమావేశంలో అధికారులు ఆర్ ఐ చంద్ర శేఖర్, జిపిఓ షఫీ,ఎఎస్ఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, అంబేద్కర్ సొసైటీ అధ్యక్షులు,సంఘం నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం లక్ష్యం

### - ఆర్ఎస్ఎస్ బాను చందర్

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**



ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల భాగంగా కేశవ నగర్ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న బాను చందర్ మాట్లాడుతూ, వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని పేర్కొన్నారు. 1925లో ఆరంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశ వ్యాప్తంగా విస్తరించి, వివిధ రంగాలలో దేశభక్తి పూరిత సంస్థలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తోందని ఆయన అన్నారు. హిందువులలో ఐక్యతను శాఖల ద్వారా పెంపొందిస్తూ, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచ మతాల సమన్వయానికి సనాతన విలువల సమాహారం అని వివరించారు. దేశ అభివృద్ధి కోసం హిందువులు పంచ పరివర్తన సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వాధారిత జీవనం, పర్యా వరణ పరిరక్షణ, పౌర విధులు పాటించాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్లె రామదొరైరెడ్డి, జిల్లా కార్యకారిణి సభ్యులు ముత్యాల బాలయ్య, ఖండ సహ కార్యవాహ గుండేటి దిలీప్, BMS నాయకులు సారంగపాణి, కందుల నరహరి, దావా రాజిరెడ్డి, ముదాం సత్తయ్య, బీజేపీ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, కుమార్ గౌడ్, మారేపల్లి శ్రీనివాస్, గంధం శంకర్, లింగం నాయక్, నాగేందర్, అనిల్ కుమార్, దూడ పాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మా... మళ్ళీ రావమ్మా...

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ఊరువాడ అంబరాన్నంటిన సంబరాలు

**సూర్య, గంభీరావుపేట**



పల్లె లోగిల్లు.. రంగురంగుల పూల వనాలయ్యాయి. రంగురంగుల పూల పుడమిపై ఇంద్ర ధనస్సుల విరిసాయి. బతుకమ్మ ఘాట్లు ఆటపాటలకు వేదికలయ్యాయి. వెళ్లిరా గౌరమ్మ.. వెళ్లి రా.. మళ్లీ ఏడు మా ఇంటికి రా..బతుకమ్మ.. అంటూ సద్దుల బతుకమ్మకు మహిళలు వీడ్కోలు పలికారు. గంభీరావుపేట మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండగ చివర రోజు కావడంతో మహిళలు వృద్ధులు చిన్నారులు తారతమ్యం లేకుండా ఒక దగ్గరకు చేరి ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ... ఏమేమి కాయప్పునె గౌరమ్మ... తంగేడు పువ్వప్పునే గౌరమ్మ.. తంగేడు కాయప్పునె గౌరమ్మ... అంటూ ఆడి పాడారు. గునుగు, తంగేడు, బంతి చామంతి, పట్టుగుచ్చు తదితర తీరక పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆడబిడ్డల చప్పట్లు యువతుల కోలాటాలతో ఊరువాడల కోలాహలంగా మారాయి.





## దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**సూర్య, చందుర్తి**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు ఐనా సందర్భంగా శత జయంతి ఉత్సవాలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో (విజయ దశమి ఉత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా ప్రచారక్ ఏలికట్టే మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విజయదశమి ప్రాముఖ్యత, సంఘస్థాపనకు దారితీసిన అంశాలను ప్రస్తావిస్తూ స్వతంత్రానికి పూర్వం నుండి మొదలుకొని సంఘ్ పరివార్ దేశ హితం కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిందని, 1925 నుండి నేటి వరకు దేశంలో ఎంతో మందిని జాతీయవదులుగా తయారుచేసి సమాజానికి ఎంతో మేలుచేసిందని తెలిపారు. సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ పౌరులందరు పంచ పరివర్తన్ పేరుతో సామజిక సమరసత, కుటుంబ ప్రభోధం, పర్యావరణ పరిరక్షణ,స్వ దేశీ, మరియు పౌర నియామవాలి పాటించాలని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనీ మొదలైన విషయాల గురించి స్వయం సేవకులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.



## దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

దుర్గామాత శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత అమ్మవారిని, కిష్టంపల్లె హనుమాన్ టెంపుల్‌లో దుర్గామాత అమ్మవార్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కోలేటి చంద్రశేఖర్, గుర్రం లక్ష్మీమల్లు, పోలుదాసరి సాయి కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుందారపు సత్యం, భూపెల్లి మల్లేష్, తోట రాజ్ కుమార్, చిప్పకుర్తి శ్రీనివాస్, కొసన అనిల్‌లు పాల్గొన్నారు.

# నేడే సద్దుల బతుకమ్మ సిరిసిల్లలో సంతరించుకున్న పండుగ శోభ

**- బతుకమ్మ ఘాట్ తో పాటు మానేరు నది తీరంలో ఏర్పాట్లు చేసిన అధికారులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ నేటి సద్దుల బతుకమ్మతో ముగియనుంది. రాజన్న సిరిసిల్ల పట్టణం పండుగ శోభతో కళకళలాడుతోంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బతుకమ్మ ఆడే ప్రాంతాలు, నిమజ్జన ఘట్టాల వద్ద మున్సిపల్ అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.

**-బతుకమ్మ ఘాటు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు**

పట్టణంలోని మానేరు తీరాన ఉన్న బతుకమ్మ ఘాటుతో పాటు నెహ్రు నగర్ సాయి నగర్ సాయిబాబా దేవస్థానం వద్ద మునిసిపల్ అధికారులు బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశారు. మహిళలు సురక్షితంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు వీలుగా లైటింగ్, బారికేడ్లు, తాగునీటి వసతిని కల్పించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే, మానేరు నదిలో లోతుగా ఉన్న నీటి వనరుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.

**-పట్టణంలో పండుగ వాతావరణం**

సద్దుల బతుకమ్మ కోసం మహిళలు సోమవారం నుండి పూలను సేకరించి, అందమైన బతుకమ్మలను పేర్చే పనిలో నిమగ్నమయ్యారు. సిరిసిల్ల మార్కెట్ ఏరియా పూలతో కిటకిటలాడుతున్నాయి. గునుగు, తంగేడు, బంతి, చామంతి వంటి పూలను కొనుగోలు చేయడానికి మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చారు. పట్టణంలోని వీధులు, కాలనీలు బతుకమ్మ పాటలు, కోలాటాలతో సందడిగా మారనున్నాయి. రంగురంగుల దుస్తులు, పట్టుచీరలతో అలంకరించుకున్న మహిళలు తమ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించడానికి సిద్ధమయ్యారు.

**-అధికారుల పర్యవేక్షణ**

మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తొమ్మిది రోజుల పండుగలో చివరిదైన సద్దుల బతుకమ్మ రోజున, సిరిసిల్ల ప్రజలు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి, నిమజ్జనం అనంతరం ప్రసాదాలు పంచుకుంటారు. పట్టణంలోని ప్రతి వీధిలోనూ, ప్రతి ఇంటింటా భక్తి, ఆనందం వెల్లివిరుస్తున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకతో తెలంగాణ ఆత్మను చాటిచెప్పే ఈ పండుగ మరో సంవత్సరం పాటు అమ్మవారి దీవెనలను అందిస్తూ ముగియనుంది.

## కుల నిర్మూలన కోసం పోరాడుదాం...కులాంతర వివాహం ను ప్రోత్సహిద్దాం

**సూర్య, సెంటినరీ కాలనీ**




జ్యోతిబా పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ ఆవిర్భవించిన 153 సంవత్సర సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం సెంటినరీ కాలనీ లో కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న, సి.పి.ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బి.అశోక్ లు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారతదేశంలో ఉందన్నారు. నేటికీ ఇది సంక్లిష్టంగా ఉందని, పరిస్థితులు మారిన కులం రూపాంతరం చెందుతున్నదని,కానీ నిర్మూలన కావడం లేదన్నారు. దేశంలో నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ సాగుతుందన్నారు. వ్యవస్థ ఏర్పరచిన స్వభావం వల్ల క్రింది స్థాయిలో కూడా కుల అసమానతల సాగుతున్నాయని, గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా కిరాయిలను ఇవ్వడానికి కులం పేరుతో నిరాకరిస్తున్నారని అన్నారు. శాఖాహారం,మాంసాహారం పేరుతో నిమ్న వర్గాలను దూరం పెడుతున్నారన్నారు . అందుకే కుల నిర్మూలన కోసం వర్గ పోరాటం చేయాలన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ నాయకులు పులిపాక రమేష్, రాజనర్సు, నరసయ్య, పెద్దులు, ఇమామ్, రమేష్, పేరయ్య, లింగయ్య, శీను,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని కి సన్మానం చేసిన బీజేపీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి చెందిన ఇనుకొండ స్వప్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో MBBS సీటు సాధించిన సందర్భంగా బీజేపీ మండ^ల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి నేత్రుత్వం లో నాయకులు సోమ వారం సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఇతర రాష్ట్రాలలో సంచార జీవనం చేస్తూ కుటుంబాలను పోషించుకునే బేడ బుడిగె జంగం కులానికి చెందినటువంటి ఇనుకొండ రమేష్ - రాజేశ్వరి దంపతుల కూతురు మొదటి ప్రయత్నం లోనే వైద్య విద్య లో సీటు సాధించడం పై గ్రామస్తులు సంతో షం వ్యక్తం చేస్తున్నారు.సీటు సాధించడం లో తల్లిదండ్రుల కృషి ఉందని అందుకే ప్రతీ తల్లిదండ్రులు బిడ్డల యొక్క అభివృద్ధి విషయం లో పట్టించ ుకోవాలని సూచించారు.వైద్య విద్య లో సీటు సాధించడం లో తనకు వెన్నం టి ఉండి సహకరించిన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేస్తున్నట్లు స్వప్న తెలిపారు.తనకు అభినందనలు తెలిపిన గ్రామస్తులకు భవిష్యత్ లో అండగా ఉంటానని పేర్కొన్నారు.బీజేపీ నాయకులు రేగూరి సుగుణాకర్,వేల్పుల ఓదయ్య,ఎడ్ల భూంరెడ్డి, కోతి రాజు, కిన్నెర ముత్తిలింగం,ఇనుకొండ విట్టల్,కుటుంబ సభ్యులు ఇనుకొండ సంపత్, ఇనుకొండ నరేష్, రాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి కుటుంబ సమే తంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానా నికి విచ్చేసిన న్యాయమూర్తిని ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వ చనాలు అందజేశారు. ప్రధాన ఆలయ పర్యవేక్షకుడు రాజేందర్ స్వామివారి ప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు.ఈ సందర్భంగా వేములవాడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రవీణ్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ప్రోటోకాల్ జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, కోర్టు సిబ్బంది, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కేసి పువ్వేసి చందమామ

**- గంగమ్మ ఒడిలోకి చేరిన బతకమ్మ**
**- చందుర్తిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**సూర్య చందుర్తి**

ఒక్కేసి పువ్వేసి చంద మామ, రామ రామ ఉయ్యాలో రామనేసి రామామ ఉయ్యాలో బతుకమ్మ పాటలతో చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వీధులన్నీ మారుమోగాయి.సద్దుల బతుకమ్మ పర్వదిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రకరకాల పూలను సేకరించి రంగురంగులబతుకమ్మను పేర్చి విధుల కూడలిలో బతుకమ్మలను పెట్టి ఆడబిడ్డలు ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని తెలియపరిచారు. అనం తరం ఆయా గ్రామాలలోని బతుకమ్మ తిప్పల వద్ద బతుకమ్మ నిమజ్జనం చేస్తూ బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యదర్శులు, గ్రామ పంచాయతీల సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జోడు ఆంజనేయస్వామి సేవలో ఈవో రమాదేవి

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజే శ్వర స్వామి దేవస్థాన ఈవో ఎల్ రమాదేవి సోమవారం అగ్రహారం జోడు ఆంజనేయస్వామిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం, ఆలయ అర్చకులు ఈవో రమాదేవికి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు.ఈవో వెంట దేవస్థానం పర్యవేక్షకులు శ్రీ విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు ఉన్నారు.

## దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా

**- చిన్నారులకు నోట్ బుక్కులు అందచేత**

**సూర్య బోయినపల్లి**

మండలం విలాసాగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగ మేశ్వర స్వామి ఆలయంలో దేవి ఉత్సవ కమిటీ ఏర్పా టు చేసిన దుర్గాదేవి భక్తులకు సరస్వతి దేవిగా దర్శన మిచ్చింది ఈ సందర్భంగా పలువురు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేశారు. పండితులు శ్యాం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన నోటు బుక్స్ పంపిణీ కార్యక్ర మానికి ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి హాజరై చిన్నారులకు పెన్నులు నోటుబుక్కులు పలకలను పంపిణీ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**




లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఎంవీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నాయిని సందీప్ రెడ్డి తల్లి రజిత మూడవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించి అర్హులైన పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ క్లబ్ డైరెక్టర్ ఎల్లంకి రామారావు సహకారంతో సందీప్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ద్వారా సమాజంలో అవసరమున్నవారికి తోడ్పడటం ద్వారా రజితఅమ్మ స్ఫూర్తి ఎల్లప్పుడూ నిలిచి ఉంటుందని తెలిపారు. రజిత అమ్మ తన జీవిత కాలంలో సేవా భావంతో, అందరితో కలిసిమెలిసి జీవిస్తూ అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని ఎప్పుడు కోరుకునేవారని కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకే ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ,లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి , ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, డైరెక్టర్ బెల్లం శ్రీనివాస్, సర్వీస్ యాక్టివిటీ ఇంచార్జి టీవీ సురేష్ బాబు,రవీందర్ రెడ్డి, సది ,గ్రామస్థులు మరియు నాయిని సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు

**సూర్య సిరిసిల్ల టౌన్ 01**



సిరిసిల్ల పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎనిమిదవ రోజున రోజు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఎనిమిదవ రోజు అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు దేవి మండపాల వద్ద ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.పట్టణంలోని శాంతినగర్ జగదంబ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రుద్రాభిషేకానికి భక్తులు భారీగా తరలివచ్చి అభిషేకంలో పాలుపంచుకున్నారు. మహిళలు ఓడి బియ్యంతో తరలివచ్చి అమ్మవారికి చీర,సరే,బియ్యం సమర్పించారు. భక్తుల దర్శనార్థం మండపాల నిర్వాహకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అడ్డగట్ల మాధవి మురళి,ఆలయ కమిటీ మెంబర్లు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా "సద్దుల బతుకమ్మ వేడుకలు" ఊరూరా "అంబరాానంటిన బతుకమ్మ సంబరాలు"

**సూర్య రామడుగు**



సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం చొప్పదండి నియోజకవర్గం లో రామడుగు గంగాధర చొప్పదండి కోడిమ్యాల మల్యాల మండలాలలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుండి పల్లెల్లో మహిళలు యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మని పెట్టి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు జరిపించారు. సాయంత్రం నాలుగు గంటలకే బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ మహిళలు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడి పాడారు. అనంతరం మహిళలు యువతులు డీజే పాటలతో స్టెప్పు లేసి ఉర్రూతలూగించారు. అనంతరం ఆయా గ్రామాలలో చెరువులు కుంటలు కాల్వలలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.. అనంతరం మహిళలు యువతులు బతుకమ్మ వాయనంను ఇచ్చిపుచ్చుకున్నారు. బతుకమ్మ ఏర్పాట్లను ఆయా గ్రామాల్లో అధికారులు ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల మహిళలు యువతులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 2లో ఎక్సైజ్ ఎస్ఐగా కిషోర్ ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఇటీవల విడుదల అయిన గ్రూప్ - 2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్ఐ గా హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన మొగిలిచెర్ల కిషోర్ ఎంపికయ్యారు. మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన కిషోర్ విద్య పట్ల ఆసక్తి చూపుతూ చిన్నప్పటి నుంచే ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా కృషి చేశాడు. 2017లో పోలీస్ శాఖలో టిఎస్ఎస్పీ కానిస్టేబుల్ గా, 2020, 2024లో సివిల్ కానిస్టేబుల్, 2019 పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలు సంపాదించాడు. తాజాగా విడుదలైన గ్రూప్ - 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపిక కావడం జరిగింది. ఒకరే ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ద్వారా తన పట్టుదల, శ్రమ ఫలిస్తే ఎలా విజయాన్ని అందుకోవచ్చో కిషోర్ నిరూపించాడు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న యువతకు ఆయన విజయగాథ ప్రేరణగా మారింది.